



RNI No. TEL/TEL/2018/76342

# లోకంతీరు

LOKAMTEERU TELUGU DAILY సామాజిక, రాజకీయ దిన పత్రిక


ప్రచురణ : నిజామాబాద్ ఆదివారం 28-07-2024 ఎడిటర్ : బ్యాగల్ శ్రీనివాస్ సంపుటి : 06 సంచిక : 197 పేజీలు : 4 వెల : రూ 2-00


## బిఆర్ఎస్ హయాంలో 5వేల మందికి డబుల్ పెన్షన్లు

### ఆధారాలతో బయటపెడతానన్న మంత్రి సీతక్క

హైదరాబాద్,జూలై27: తెలంగాణ అసెంబ్లీలో మాటల యుద్ధం నడిచింది. బడ్జెట్ పై ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇందుకు ధీటుగా ప్రభుత్వంలోని ఎమ్మెల్యేలు, మంత్రులు అంతే ధీటుగా సమాధానమిచ్చారు. ఈ క్రమంలోనే మంత్రి సీతక్క బీఆర్ఎస్ హయాంలో ఎన్నో అవినీతి అక్రమాలు జరిగాయని వాటన్నిటిని సరిచేస్తూ వస్తున్నామని చెప్పారు. పింఛన్ల విషయంలో ఎన్నో అవకతవకలు జరిగాయని తెలిపారు. 5 వేల మందికి డబుల్ పెన్షన్లు ఇచ్చారని చెప్పారు. అలాంటి వారి జాబితాను కూడా ప్రకటిస్తామని అన్నారు. ఆనాడు దివాళా తీయించి, అక్రమాలు చేసిన వారు ఇప్పుడు మాట్లాడుతున్న తీరు దారుణం అంటూ విమర్శలు గుప్పించారు.

# ప్రత్యేక రాష్ట్రంలో పాలమూరుకు ఎక్కువ నష్టం జరిగింది: రేవంత్ రెడ్డి



హైదరాబాద్: ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన నష్టం కంటే ప్రత్యేక రాష్ట్రంలో పాలమూరుకు ఎక్కువ నష్టం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. పాలమూరు జిల్లా ప్రజలు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఏం పాపం చేశారని అడిగారు. 2009లో పాలమూరులో పోటీ చేస్తే మహబూబ్‌నగర్ ప్రజలు భుజాన పెట్టుకొని గెలిపించారని గుర్తు చేశారు. బడ్జెట్ పై చర్చ సందర్భంగా రేవంత్ మీడియాతో మాట్లాడారు. రూ.20 లక్షల కోట్లు ఖర్చు చేసినా పాలమూరు ప్రాజెక్టులు ఎందుకు పూర్తికాలేదని ప్రశ్నించారు. చేవెళ్ల ప్రాజెక్టును నిర్వీర్యం చేసి సిగ్గులేకుండా ఎలా మాట్లాడుతున్నారని బిఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు. బతుకమ్మ చీరలు, గొర్రెల పంపిణీ, కెసిఆర్ కిట్లపై విచారణకు సిద్ధమా? అని రేవంత్ సవాల్ విసిరారు.ఇప్పుడు కూడా బిఆర్ఎస్ నాయకులు ప్రజల్ని మభ్యపెట్టాలని ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వంలో అన్ని రంగాల్లో అవినీతే జరిగిందని, గొర్రెల స్కామ్, బతుకమ్మ చీరల్లోనూ అవినీతే బయటపడిందని విమర్శలు గుప్పించారు. సూరత్ నుంచి నాసిరకం చీరలు తెచ్చి పంచారని, గొల్లకురుమల పేరుతో వందల కోట్లు కొల్లగొట్టారని, ఇలాంటి తప్పుడు లెక్కలు చెబితేనే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు గుండా సున్నా వచ్చిందని చురకలంటించారు. రంగారెడ్డి జిల్లాలో వేల కోట్ల భూములు బిఆర్ఎస్ ప్రభుత్వం అమ్మిందని, కట్టడాల లెక్కలు హరీష్ రావు చెబుతున్నారని, అమ్మిన లెక్కలు ఎందుకు చెప్పడం లేదని రేవంత్ అడిగారు.

# హైదరాబాద్‌కు నిధులు తీసుకరావడంలో కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు విఫలం: పొన్నం

హైదరాబాద్: భాగ్యనగరం అభివృద్ధికి ఇబ్బందులు లేకుండా తెలంగాణ ప్రభుత్వం నిధులు కేటాయించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశంసించారు. హైదరాబాద్‌కు రూ.10 వేల కోట్లు ఇచ్చిన సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు పొన్నం ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీలో మీడియా పాయింట్ వద్ద పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. గతంలో టూరిజం మంత్రిగా పని చేసిన కిషన్ రెడ్డి హైదరాబాద్‌కు ఒక్క రూపాయి తీసుకురాలేదని, గతంలో స్మార్ట్ సిటీ వస్తే కరీంనగర్‌కు ఇచ్చారని, హైదరాబాద్ నగర అభివృద్ధికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



ఎన్ని నిధులు తీసుకవచ్చారో చెప్పాలని నిలదీశారు. హైదరాబాద్‌కు రూపాయి తీసుకురాలేని వాళ్లు కేంద్రమంత్రులుగా ఉండే అర్హత లేదని చురకలంటించారు. హైదరాబాద్‌కు నిధులు తీసుకరావడంలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు హైదరాబాద్ నగరానికి స్మార్ట్ సిటీ నిధులు తీసుకరావాలని పొన్నం డిమాండ్ చేశారు. విభజన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని స్పష్టం చేశారు. బలహీన వర్గాల రిజర్వేషన్లకు ఇబ్బందులు లేకుండానే పంచాయతీ ఎన్నికలకు వెళ్తామని వివరించారు. విహారయాత్రలకు వెళ్లినట్లు కాళేశ్వరం ప్రాజెక్టుకు బిఆర్ఎస్ నేతలు వెళ్లారని, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇచ్చి అల్టిమేటంకు ఎవరూ భయపడే ప్రసక్తే లేదన్నారు.రైతులను కాపాడే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని పొన్నం హామీ ఇచ్చారు. గంగా ప్రక్షాళనకు మోడీ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు చేసిందని, కానీ మూసీ అభివృద్ధికి ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం జరిగిందని, అందుకే నిరసన తెలియజేయడం కోసమే నీతిఅయోగ్ సమావేశాన్ని బైకాట్ చేస్తున్నామని చెప్పారు. తమ్మిడిహట్టి దగ్గర బ్యారేజ్ కట్టకపోవడం వల్ల భారీ నష్టం జరిగిందని పొన్నం వివరించారు.

## దళిత ముఖ్యమంత్రి హామీ ఏమయ్యింది

### చీల్చి చెండాడుతానన్న ఆయన ఎక్కడ

### హరీష్ రావుకు కోమటిరెడ్డి కౌంటర్

హైదరాబాద్,జూలై27: తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ పై చర్చ సందర్భంగా కాంగ్రెస్ , బీఆర్ఎస్ నేతల మధ్య మాటలయుద్ధం నడుస్తోంది. మంత్రి కోమటిరెడ్డి, మాజీ మంత్రి హరీశ్ ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. కోమటిరెడ్డిని హాఫ్ నాలెడ్జ్ అని హరీశ్ రావు అన్నారు. తెలంగాణ ప్రజలకు కోమటిరెడ్డి క్షమాపణ చెప్పాలన్నారు. దీనిపై సీరియస్ అయిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి...అసలు హరీశ్ కు నాలేడ్జే లేదని కౌంటర్ ఇచ్చారు. ఆకారాం పెరిగింది కానీ తెలివి లేదన్నారు. హరీశ్ క్షమాపణ చెప్పాలని అన్నారు. 24 గంటల కరెంట్ ఎక్కడ ఇచ్చారో హరీశ్ చెప్పాలని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. నల్లగొండ జిల్లాలో ఓ సబ్‌స్టేషన్ పరిశీలనకు వెళ్లి లాగ్ పరిశీలిస్తే బండారం బయటపడిందని అన్నారు. దీంతో సబ్‌స్టేషన్లలో ఆనాటి ప్రభుత్వం లాగ్ బుక్కులను లాగేసుకుందని అన్నారు. బీఆర్ఎస్ నేతలు పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దళితుడిని సీఎంను చేస్తానన్న కేసీఆర్ ఎందుకు చేయలేద న్నారు. డబుల్ ఇల్ల సంగతేంటని ప్రశ్నించారు. హరీశ్ మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందన్నారు. కేసీఆర్ రాలేకనే హరీశ్ ను సభకు పంపించారని చెప్పారు. సభలో ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతానన్న కేసీఆర్ సభకు రాలేదన్నారు. కేంద్ర బడ్జెట్ పై కేసీఆర్ ఎందుకు స్పందించలేదన్నారు. అబద్దాలు, గారడీలంటేనే బీఆర్ఎస్ అని చెప్పారు. హరీష్ రావు బ్జడెట్ పై కాకుండా రాజకీయాలు సభలో మాట్లాడుతున్నారని అన్నారు. ఉద్యమంలో కేసీఆర్ దళితున్ని సీఎం చేస్తా అన్నారు. దళితున్ని సీఎం చేయకపోతే తలనరుక్కుంటా అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. బడ్జెట్‌పై చీల్చి చెండాడుతా అన్నారు కేసీఆర్.. ఈరోజు ఏం చీల్చుతారో అని నేను అసెంబ్లీకి వచ్చాను కానీ కేసీఆర్ రాలేదన్నారు. కేసీఆర్‌కు సభకు రావాలంటే భయం.. అందుకే వీళ్లను పంపాడన్నారు. గతంలో హరీష్ రావు ఒక డమ్మీ మంత్రి అన్నారు. కేసీఆర్ సభుకు రాలేక హరీష్ రావును పంపారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు వచ్చి పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటల కరెంట్ ఎక్కడిచ్చారో చెప్పాలని ప్రశ్నించారు.

### బీజేపీకి 8 ఎంపీ సీట్లు ఇచ్చినా.. తెలంగాణపై అదే వివక్షా?: కేటీఆర్

హైదరాబాద్: తెలంగాణపై ప్రధాని మోదీ మొదటి నుంచే మనసులో ద్వేషం నింపుకున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (ఖఖీ) ఆవేదన వ్యక్తంచేశారు. 'సాబ్ కా సాత్.. సబ్ కా వికాస్' అంటూనే అందులో తెలంగాణను మాత్రం దూరం పెడుతున్నారన్నారని విమర్శించారు. తెలంగాణకు నిధులు మంజూరు చేయాలని ఎన్నిసార్లు అడిగినప్పటికీ ఆయన పట్టించుకోలేదని చెప్పారు. ఇతర రాష్ట్రాలపై మాత్రం ఎనలేని ప్రేమ చూపుతున్నారని దుయ్యబట్టారు. మొన్నటి కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు చేసిన అన్యాయం అంత ఇంత కాదని విమర్శించారు. హైదరాబాద్ మెట్రో కోసం నిధులు మంజూరు చేయాలని ఎన్నిసార్లు కోరినప్పటికీ పెడచెవిన పెట్టారని మండిపడ్డారు. తాజాగా ప్రకటించిన బడ్జెట్‌లోనూ మళ్లీ హైదరాబాద్ మెట్రోకు మొండి చెయ్యే చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచే తల్లిని చంపి బిడ్డను బతికించారంటూ మోదీ తన తెలంగాణ వ్యతిరేకత ఎన్నోసార్లు బయటపెట్టుకున్నారని చెప్పారు. అదే ద్వేషాన్ని మన రాష్ట్ర అభివృద్ధికి నిధులు ఇచ్చే విషయంలోనూ చూపిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రంలో ఎన్డీయే అధికారంలోకి వస్తుందన్న ఉద్దేశంతో గెలిచే పార్టీ ఎంపీలు ఉంటే మన రాష్ట్రం అభివృద్ధి అవుతుందని భావించిన తెలంగాణ ప్రజలు ఈ సారి బీజేపీకి 8 ఎంపీ సీట్లు ఇచ్చారని గుర్తుచేశారు. కానీ ఏం ప్రయోజనం అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కన్నా కూడా మనకు నిధుల్లో కోతలు పెట్టారన్నారు. మరి తెలంగాణ నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బీజేపీకి 8 సీట్లు ఇచ్చింది రాష్ట్రంపై ఇలా వివక్షను మరింత చూపేందుకేనా అని ప్రశ్నించారు. గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు కూడా హైదరాబాద్ మెట్రోకు ఎన్నోసార్లు నిధులు కావాలని అడిగితే పట్టించుకోలేదని గుర్తుచేశారు.



# కాళేశ్వరం పూర్తికి రూ.1.47 లక్షల కోట్లు కావాల్సిందే

### మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



హైదరాబాద్ జూలై 27, (న్యూస్ పల్స్) : ,కాళేశ్వరం ప్రాజెక్టు కోసం అధిక వడ్డీతో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రుణాలు తీసుకున్నారని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ప్రాజెక్టుల విషయంలో గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పెద్ద మాటల యుద్ధమే నడుస్తోంది. ఓ వైపు మీడియా ముందుకొచ్చి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే.. ఇందుకు కౌంటర్‌గా మంత్రులు మీడియా, సోషల్ మీడియా వేదికగా ఓ రేంజ్‌లో ఇచ్చిపడేస్తున్నారు. తాజాగా కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై శుక్రవారం మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కాళేశ్వరం వ్యయం రూ.38,500 కోట్ల నుంచి రూ.80 వేల కోట్లకు పెంచారని మండిపడ్డారు. కాగ్ ప్రకారం కాళేశ్వరం పూర్తి కావాలంటే రూ.1.47 లక్షల కోట్లు కావాలని స్పష్టం చేశారు. ప్రాజెక్టు రన్నింగ్ కాస్ట్ కూడా చాలా ఎక్కువని తెలిపారు. అన్ని పంపులు రన్ చేస్తే కరెంట్ బిల్లే రూ.10 వేల కోట్లు అవుతుందని తేల్చిచెప్పారు.ఏడాదికి కాళేశ్వరంపై రూ.15 వేల కోట్లు ఖర్చు చేయాల్సి వస్తుందని అన్నారు. అన్ని మోటార్లు రన్ చేస్తే వ్యయం ఇంకా పెరుగుతుందన్నారు. 93 వేల ఎకరాల ఆయకట్టు కోసం రూ.94 వేల కోట్లు ఖర్చే చేశారని అన్నారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇరిగేషన్‌కు రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు పెట్టారన్నారు. ఎక్కువ ఖర్చయితే.. ఎక్కువ కమిషన్లు వస్తాయని ఇలా చేశారని విమర్శించారు. ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టును నిలిపేశారని మంత్రి ఉత్తమ్ ఫైర్ అయ్యారు. మేడిగడ్డపై కాంగ్రెస్ కుట్ర చేసిందని బిఆర్ఎస్ ఆరోపిస్తుందని చెప్పారు. మేడిగడ్డ కూలినప్పుడు కూడా అధికారంలో బిఆర్ఎస్ ఉందని వివరించారు. మేడిగడ్డ పిల్లర్లు 6 అడుగుల లోపలికి కుంగాయన్నారు. నాసిరకంగా నిర్మించడంతోనే కుంగిందని ఎన్ డి ఎస్ ఏ, రిపోర్టులో ఉందని తెలిపారు. అక్టోబర్ 21వ తేదీన బ్యారేజీ కుంగిందని. కాంగ్రెస్ డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిందని గుర్తుచేశారు. మేడిగడ్డ దగ్గర ఎవరో బాంబులు పెట్టినట్లు ఫైల్ చేశారని చెప్పారు. బ్యారేజీ కుంగినా మాజీ సీఎం కేసీఆర్ నోరు మెదపలేదని మండిపడ్డారు. పూర్తిసామర్థ్యంతో పంపింగ్ చేస్తే. ఏదైనా ప్రమాదం జరిగితే. మేడిగడ్డ సమీపంలోని 44 గ్రామాలు కొట్టుకుపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. భద్రాచలం కూడా కొట్టుకుపోతుందని హెచ్చరించారు.ఎన్డీ ఎస్ఏ సలహా మేరకు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల గేట్లు తెరిచామని వివరించారు. మేడిగడ్డ కుంగినప్పుడు గత ప్రభుత్వమే నీళ్లను వదిలిందని తెలిపారు. డీపీఆర్‌లోని అంశాలను గత కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. సెంట్రల్ డిజైన్ సంస్థ ప్రకారం నిర్మాణం జరగలేదన్నారు. ఒక వ్యక్తి ఆలోచనల ప్రకారం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని చెప్పారు. ఇంత ఘోర తప్పిదం ఎవరూ చేసి ఉండరని అన్నారు. ప్రజలకు బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

# హరీష్ రావు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు: భట్టి విక్రమార్క



హైదరాబాద్: మాటలతో అంకెల గారడితో బిఆర్ఎస్ గత పదేళ్ల నుంచి మోసం చేసిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మండిపడ్డారు. అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్‌ను రూపొందించామని, బిఆర్ఎస్ నేతలు ప్రజలకు భ్రమలు కల్పిస్తున్నారని దుయ్యబట్టారు. శాసన సభలో బడ్జెట్ పద్దుపై చర్చ సందర్భంగా హరీష్ రావు కామెంట్స్ కు భట్టి రీకౌంటర్ ఇచ్చారు. బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు సభను తప్పుదోవ పట్టిస్తున్నారని, మా బడ్జెట్‌ను చూసిన తరువాత హరీష్‌రావు కంటగింపుగా మారిందని చురకలంటించారు. టానిక్ లాంటి షాపులు పెట్టి సర్కార్‌కి డబ్బులు రాకుండా చేశారని, కొన్ని కుటుంబాలకు వెళ్లేలా గత సర్కార్ చేసిందని భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు.

# బడ్జెట్‌లో బిఆర్ఎస్‌ను విమర్శించడం తప్పా మరేం లేదు: హరీష్ రావు

హైదరాబాద్: బడ్జెట్ ప్రసంగం ఒక రాజకీయ ప్రసంగంలా ఉందని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన బాగాలేదని మాటలు చెబితే సరిపోతుందా?, కెసిఆర్ పాలన బాగాలేదని ఆధారాలు చూపించాలన్నారు. శాసన



సభలో బడ్జెట్ పద్దుపై చర్చ సందర్భంగా హరీష్ రావు మాట్లాడారు. తెలంగాణ బడ్జెట్ అవాస్తవాలతో కూడి ఉందని చురకలంటించారు. ట్యాక్స్ రెవెన్యూ ఎక్కువ వస్తుందని బడ్జెట్‌లో పెట్టారని, బడ్జెట్‌లో బిఆర్ఎస్‌ను విమర్శించడం తప్పా మరేం లేదన్నారు. రూ.4.5 లక్షల లేని జిఎస్‌డిపిని రూ.14 లక్షలకు తీసుకెళ్లింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా? అని హరీష్ అడిగారు.రామగుండం నుంచి 1400 మెగావాట్ల విద్యుత్ వస్తోందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రూ.200 పింఛన్‌ను రూ. రెండు వేలకు పెంచామని, రూ.4వేల పింఛన్ నాలుక మీదనే ఉందని ఎద్దేవా చేశారు. పదేళ్ల పాలనలో ఉన్న సమాచారాన్ని ఎందుకు తొలగించారని ప్రశ్నించారు. తెలంగాణలో దశాదిశలేని పరిపాలన నడుస్తోందని, ఎవరి పరిపాలనలో తలసరి ఆదాయం పెరిగిందో తెలుసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఎనిమిది నెలల పాలనలో కాంగ్రెస్ సర్కార్ చేసిందేమీ లేదని, బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కరెంట్ ఎలా ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కరెంట్ ఉందా? లేదా? అని ప్రజలన్నీ అడుగుదామని హరీష్ సవాల్ విసిరారు.

# నీతి ఆయోగ్ సమావేశం నుంచి మమతా బెనర్జీ వాకౌట్

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో నీతి ఆయోగ్ సమావేశం మొదలయింది. అయితే పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రసంగించడానికి తగినంత సమయాన్ని కేటాయించకపోవడానికి, సరైన వైఖరి పాటించనందున నిరసనగా ఆమె ఆ సమావేశం నుంచి వాకౌట్ చేశారు." చంద్రబాబు నాయుడుకు మాట్లాడటానికి 20 నిమిషాలు కేటాయించారు. ఇంకా అస్సాం, గోవా ముఖ్యమంత్రులు మాట్లాడటానికి 10 నుంచి 12 నిమిషాలు ఇచ్చారు. కానీ నేను ఐదు నిమిషాలు మాట్లాడక ముందే నన్ను నిలువరించారు. అందుకనే నేను ఈ సమావేశాన్ని బహిష్కరిస్తున్నాను" అని మమతా బెనరీ&ఝ వివరించారు. ప్రధాని మోడీ నేతృత్వంలో నేడు రాష్ట్రపతి భవన్ లో నీతి ఆయోగ్ సమావేశం జరుగుతోంది. అయితే కేంద్రానికి, ప్రతిపక్ష పాలిత రాష్టాల మధ్య ప్రతిష్టంభన ఏర్పడింది. కేంద్రం ఏకపక్ష కేటాయింపులు చేసిందంటూ ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించారు. [redacted] ఈ సమావేశాన్ని బహి [redacted] ఈ సమవావేశానికి హా [redacted] ళనాడు ముఖ్యమంత్రి ఎం.[redacted] ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్[redacted] విజయన్ వంటి మహామహు[redacted].

# సంపాదకీయం

ఆదివారం 28-07-2024

## ప్రపంచంలో 3వ యుద్ధం...

ప్రపంచంలో ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ గురించి తెలియని వారు ఉండరు. ఎవరూ చేయని వినూత్న ప్రయోగాలు ఆయన చేస్తుంటారు. ఎవరికీ రాని ఆలోచనలు ఆయనకు వస్తుంటాయి. దక్షిణ కొరియాపై ఎప్పుడూ ఏదో ఒక విధంగా దాడులు చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు కిమ్. ఈ క్రమంలోనే కిమ్ దక్షిణ కొరియాకు వందల కొద్ది బెలూన్లు పంపించాడు. అందులో ఆశ్చర్యపోవడానికి ఏముంది. కిమ్ పంపించింది బెలూన్లే కదా అని ఈజీగా కొట్టిపడేయ కండి.ఇప్పుడు ఆ బెలూన్లే ఇంటర్నెట్ లో సంచలనాలు సృష్టిస్తున్నాయి. అసలు ఈ తరహా ఆలోచనలు కిమ్ క ఎలా వస్తాయబ్బా అని నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. ఇంతకీ ఆ బెలూన్లో ఏమున్నాయో తెలుసా? యుద్ధం అంటే ఏంటీ? కత్తులు, గన్స్ తో తలపడతారు. లేదా జెట్స్ తో ఫైట్ చేస్తారు. అది కాదంటే మాటల యుద్ధానికి దిగుతారు. ఇదే కదా యుద్ధం అంటే.. కానీ అక్కడ అలా కాదు. చెత్తతో యుద్ధం చేసుకుంటారు. మరి అంతే కదా చెత్తతో యుద్ధమేంటీ చెప్పేవారు లేకగానీ అసలు వీరి మధ్య చెత్త యుద్ధం ఎలా స్టార్ట్ అయింది. అసలు అది ఎలా నడుస్తోంది చెప్తే.. నవ్వు.. బాధ రెండు కలుగుతాయి. గత కొంత కాలంగా ఉభయ కొరియా దేశాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. అగ్రరాజ్యం అయిన అమెరికాతో దక్షిణ కొరియా చేపట్టే సైనిక విన్యాసాలకు స్పందనగా ఉత్తర కొరియా తరుచూ క్షిపణులతో దాడులు చేస్తూనే ఉంటుంది. కిమ్ జోంగ్ ఉన్ పొరుగు రాజ్యమైన దక్షిణ కొరియాపై ఓ వింతైన ప్రతీకారం తీర్చుకున్నాడు. ఈసారి క్షిపణులు, బాంబులతో కాదు. ఓ 'చెత్త' ఐడియాతో వచ్చాడు. కిమ్ తన పొరుగు దేశంలో బెలూన్ల ద్వారా చెత్త, విసర్జన పదార్థాలను జారవిడిచి ప్రతీకారం తీర్చుకున్నాడు. దీంతో దక్షిణ కొరియాలోని కొంతమంది బెలూన్ల ద్వారా ఉత్తర కొరియాలోకి లేఖలు పంపడం మొదలు పెట్టారు. దీనికి ప్రతీకార చర్యగా కీమ్ ఈ చెత్త దాడి చేసినట్లు తెలుస్తుంది. బుధవారం ఉదయం ఉత్తర కొరియా, బెలూన్లు ప్రయోగించినట్లు దక్షిణ కొరియా సైన్యం తెలిపింది. అవి సరిహద్దు దాటిన తర్వాత సియోల్కు ఉత్తరంగా ఎగిరాయని పేర్కొంది.బెలూన్ల నుంచి పడే వస్తువుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అయితే ఈ చెత్త దాడిలో ఎలాంటి నష్టం జరగలేదని దక్షిణ కొరియా తెలిపింది నిజానికి మే నెల చివరి వారం నుంచి ఈ బెలూన్ల యుద్ధం సాగుతోంది. ఉత్తర కొరియా ఇలా బెలూన్లు పంపడం ఇది పదో సారి ఇప్పటి వరకు 2,000 కంటె ఎక్కువగానే బెలూన్లను ప్రయోగించారు. ఆ బెలూన్లలో ఎరువులు, సిగరెట్ పీకలు, చెత్త వస్తువులు, వ్యర్థాలు ఉంటున్నాయి. అయితే దక్షిణకొరియా పంపిన బెలూన్లకు ప్రతీకారంగానే మేము బెలూన్లను పంపుతున్నామని ఉత్తర కొరియా చెబుతోంది.కొత్త కొరియా చెత్త బెలూన్లకు గతంలో దక్షిణ కొరియా గట్టి జవాబునిచ్చింది. సరిహద్దుల్లో పెద్ద పెద్ద లౌడ్స్పీకర్లను ఏర్పాటు చేసి ఉత్తర కొరియా వ్యతిరేక ప్రచారాలను ప్రారంభించింది. సైనిక స్థావరాలు ఉన్న ఉత్తర కొరియా ప్రాంతాల్లో లౌడ్ స్పీకర్ల ద్వారా ఐ-పాప్ సంగీతం, విదేశీ వార్తలతోపాటు, ప్యాంగ్యాంగ్ వ్యతిరేక ప్రసారాలను దక్షిణ కొరియా సైన్యం హోరెత్తిస్తోంది.అయితే ఉత్తర కొరియాలో విదేశీ వార్తలు, ఐ-పాప్ పాటలు వినడం తీవ్ర నేరాలుగా పరిగణిస్తారు. అవి దేశంలోని ప్రజల పట్ల ప్రభుత్వ వ్యతిరేక భావాలను నాటుతుందని, తన అధికారాన్ని బలహీనపరుస్తుందని నియంత కిమ్ జోంగ్ ఉన్ భావిస్తారు. అందుకే వాటిని అక్కడ నిషేధించారు. 2015లో ఇలాగే దక్షిణ కొరియా లౌడ్ స్పీకర్లతో ఉత్తర కొరియా వ్యతిరేక ప్రచారం చేయగా ప్రతిచర్యగా కిమ్ ప్రభుత్వం ఫిరంగులను పేల్చింది. అప్పట్లో అది ఉద్రిక్త పరిస్థితులకు తావిచ్చింది. మళ్లీ ఆ పరిస్థితులే ఎదురైతే ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని దక్షిణ కొరియా బలగాలను ఆదేశించింది.నిజానికి వీరి మధ్య ఇలా చెత్తతో యుద్ధం జరగడం మొదటిసారేం కాదు.. 1950లో కొరియన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి దక్షిణ కొరియా, ఉత్తర కొరియా మధ్య బెలూన్లతో యుద్ధం జరుగుతోంది. ఒక దేశం పైకి మరొక దేశం ఈ రకమైన బెలూన్లను పంపుతున్నారు. ఈ చెత్త దాడి గురించి ఇటీవల సౌత్ కొరియా ఐక్యరాజ్య సమితి బృందానికి తెలియజేసింది. అనుమానాస్పద వస్తువులపై స్థానిక ప్రజలను అప్రమత్తం చేసింది. ఇలాంటి వస్తువులతో ఇళ్లకు, ఎయిర్ పోర్ట్, రోడ్లకు ప్రమాదం అని దక్షిణ కొరియా సైనికులు అంటున్నారు. వీటి వల్ల ఉత్పన్నమయ్యే పర్యవసనాలకు కిమ్ దే బాధ్యత అని పేర్కొన్నారు. ఇలాంటి చిల్లర పనులు, అమానవీయ పనులు కిమ్ వెంటనే ఆపాలని హెచ్చరించింది.ఇప్పటికే రష్యా-ఉక్రెయిన్ బాంబులతో యుద్ధం చేస్తోంది. మరో పక్క ఇజ్రాయెల్-హమాస్ నెత్తురోడుతోంది. ఈ సమయంలో వీళ్ల చెత్తయుద్ధం చర్చగా మారింది. అసలే కిమ్ కి తిక్కెక్కువ అని అందరికీ తెలుసు.. మరి ఆయన దీనికి ఎప్పుడు ఫుల్ స్టాప్ పెడతారో.. తెలియదు.

## సీజనల్ వ్యాధులు పట్ల అవగాహన డాక్టర్ స్రవంతి





బాల్కొండ నియోజకవర్గ ప్రతినిధి, జులై 27 ( లోకంతీరు) : బాల్కొండ మండల కేంద్రంలో సీజన్లో వచ్చే డెంగ్యూ మలేరియా చికెన్ గునియా డయేరియా వ్యాధుల పట్ల బాల్కొండ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ మరియు కేజీబీవీ స్కూల్ మరియు కాలేజీ మరియు ఎం జె పి టి వి బి ఈ స్కూల్ లో శనివారం డాక్టర్ స్రవంతి అవగాహన సదస్సును నిర్వహించారు. స్కూల్స్ కాలేజీలో కలియ తిరుగుతూ వంట గదులు ఎలా ఉన్నాయి పరిశీలించారు. పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు విద్యార్థులు తప్పనిసరిగా శుభ్రత పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మురళి హెల్త్ సూపర్వైజర్ వాణి హెల్త్ అసిస్టెంట్ రాజు ఆశ వర్కర్ మాధురి పాల్గొన్నారు.

## నేడు గ్రామదేవతకు పూజలు..

**ఊరంతా పండగ....పసుపు మాయం కానున్న నగరం..**
**సర్వ సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి..**
**ప్రత్యేక పదార్థం సరి కోసం పోటీ పోటీ పడనున్న భక్తులు..**
**తొట్లెలా ఊరేగింపు కన్నుల పండగ..**








నిజామాబాద్ జులై 27(లోకంతీరు):హైదరాబాద్ లష్కర్ బోనాల తరువాత ఎంతో ప్రాచుర్యం ఉన్న నిజామాబాద్ ఊర పండగకు సర్వం సిద్ధం ??అయింది. ఆదివారం తెల్లవారుజాము నుంచే వడ్ల దాతి నుంచి అమ్మ వాళ్ళ విగ్రహాలు తేలు మైసమ్మ గద్దె వద్దకు చేరుకుంటాయి. అక్కడి నుంచి వివిధ ప్రాంతాలకు తల్లుల విగ్రహాలను వతన్ దారులు తీసుకెళ్తారు. డప్పు చప్పుళ్ళ మధ్య పోతరాజు విన్యాసాల మధ్య శోభయాత్ర అంతా అంగరంగ వైభవంగా కొనసాగుతుంది.వాన కాలంలో ప్రజలు వ్యాధులనుంచి గొడ్డు, గోజా, పాడి పంటలను రక్షించాలంటూ వేడుకుంటూ గ్రామదేవతలకు కల్లు సాకలుపోసి, కుల సంఘాల సమక్షంలో యాటలను బలిస్తూ పండగను ఘనంగా జరుపుకుంటారు. ఈ పండగ కోసం సర్వం సిద్ధం చేశారు.నిజాంబాద్ నగరంలో ఆదివారం 28 వ తేదీ నగరవాసులు ఘనంగా పిల్లాపాపలు బంధుమిత్రులతో సాంప్రదాయ బద్ధంగా జరుపుకొనున్నారు. సర్వ సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కమిటీ బంటు రాజేశ్వర్, రామర్తి గంగాధర్ పండగ కోసం ఏర్పాట్లు ఇది వరకే పూర్తి చేశారు.తొట్లే లా తయారీ..ఊర పండగలో తొట్లే లు ఎంతో ముఖ్యమైనవి. అమ్మవారి కి ప్రీతికరమైనవి. ఈ తొట్లే లను ఒకరోజు ముందు రాత్రి అనగా శనివారం రాత్రి 11 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు హమాలీ చాట కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొత్తగంజిలో తయారుచేసి ఉదయం 5 గంటల వరకు శారదాంబ గద్దే, తేలు మైసమ్మ గద్దే వద్ద ఉంచుతారు. ఊరేగింపులో మొదట తొట్లేలు ఊరేగుతాయి. కొండెంగా హనుమాన్ల వద్ద వడ్ల దాతీయులు తయారు చేసే పెద్ద తొట్లే దేవత విగ్రహాలతో పాటు సిర్నపల్లి గడికి చేరుకొని అక్కడి నుంచి మహా లక్ష్మమ్మ గుడికి చేరుతుంది. ఊర పండగలో కీలకమైన బోనాలు శనివారం రాత్రి సిర్నపల్లి గడిలో నుంచి 5 కడవలతో బయలుదేరుతాయి. అందులో ఒకటి నల్ల పోచమ్మ మందిరం దేవి మాత మందిరం, ఒకటి ఎల్లమ్మ గుట్టలోని పెద్ద పోచమ్మ గుడికి, కాంతాళమ్మ గుడికి, మరొకటి కోటగడ్డ మైసమ్మ గుడికి, ఒకటి అడెల్లి మైసమ్మ గుడికి ఒకటి వెళుతుంది.. గ్రామదేవతలను శక్తిస్వరూపినిలుగా మహిమగల మహా లక్ష్మమ్మ కాపాడవమ్మ అడెల్లి పోచమ్మ ఆదరించమ్మా సార్గమ్మ ఎలాంటి రోగాలు రాకుండా చూడమ్మా అంటూ భక్తిశ్రద్ధలతో ప్రజలు వేడుకుంటూ, పాడిపంటలు గోడ్డు గోజా బాగుండాలని పాడిపంటలను కాపాడాలని వర్షాలు సకాలంలో కురియాల అని కోరుతూ ప్రతి ఏట ఆషాడమాసంలో జరిగే పండగకు ఇందూరు నగరం ముస్తాబైంది. నేడు నగరంలో భారీ ఎత్తున ఊర పండగను సర్వ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించుకోనున్నారు. పెద్ద పండుగ సందర్భంగా ఉదయం నగరంలోని ఖిల్లా ప్రాంతం నుంచి దేవత విగ్రహాలను ఊరేగించనున్నారు. ఊర పండగ విశేష పదార్థంగా సరిని నగరంలోని నలుమూలల చల్లుతూ చెరువులు కలుపనున్నారు.. విగ్రహాల ఊరేగింపు :ప్రత్యేకమైన కర్రతో తయారుచేసిన అమ్మవార్ల విగ్రహాలను ఊరేగింపు నిర్వహిస్తారు. ఖిల్లా రఘునాథ ఆలయం వద్ద ఉన్న తేలు మైసమ్మ గద్దె, శారదాంబ గద్దే వద్ద అమ్మవార్లకు పసుపు కుంకుమ గులాలు పట్టు వస్త్రాలతో చెవి పోగులు గాజులతో నగర పెద్దలు అలంకరించి ప్రత్యేకమైన పూజలు నిర్వహించి, వేడుకలు ప్రారంభిస్తారు. అనంతరం దేవత మూర్తులతో శోభాయాత్రగా బయలుదేరి గాజులు పెట్ చౌరస్తా మీదిగా పెద్ద బజార్ చౌరస్తా వరకు చేరుకుంటారు. పెద్ద బజార్ చౌరస్తా నుంచి రెండు భాగాలుగా విడిపోయి డప్పు వాయిద్యాలు పోతరాజుల విన్యాసాలు, శివశక్తుల పునకాల మధ్య ఒక బృందం పోకాలమ్మ అడేల్లి పోచమ్మ, నల్ల పోచమ్మ, రాట్నం, తొట్లే లతో దుబ్బ వైపుగా వెళ్తుంది. రెండో బృందం సిర్నాపల్లి గడి, గోల్ హనుమాన్ చౌరస్తా, పూలన్ చౌరస్తా మీదిగా వినాయక్ నగర్ లోని ఐదు చేతుల పోచమ్మ, మత్తడి పోచమ్మ, మహాలక్ష్మమ్మ ఆలయాలకు తోట్లెలతో చేరుకుంటుంది. నగరంలో దేవతల ఊరేగింపు కొనసాగి చౌరస్తాలలో ప్రజలు కుల సంఘాల ఆధ్వర్యంలో మేకలు గొర్రెలను కోళ్లను కొబ్బరికాయలు కొట్టి ఎదురొచ్చి బలిస్తూ కళ్ళు సాకలు పోస్తూ మొక్కులు తీర్చుకుంటారు. ప్రతి వీధిలోని మూడు తోవ్వల బద్ధ జీవాలను బలిస్తారు. ఈ పండగ రోజు పొలిమేర దాటవద్దని అలా వెళ్తే అరిష్టమని ప్రజలు భావిస్తారు దీనిని నగర ప్రజలు ఇప్పటికీ ఆచరిస్తూ విశ్వసించడం విశేషం.రెండు బృందాలతో తో పాటు ప్రత్యేకంగా తయారు చేసిన పదార్థం " సరి "ని గుల్లా లలో నాలుగు భాగాలుగా విభజిస్తారు. ఒకటి వినాయక నగర్, రెండవది ఎల్లమ్మ గుట్ట, మూడవది దుబ్బ, నాలుగవది కంటేశ్వర వైపు చల్లుతూ వెళ్తారు. ఈ సరి కోసం భక్తులు పోటీ పడుతుంటారు.సరిని దక్కించుకోవడం కోసం ఎన్నో పాట్లు పడతారు. సరిత కి సంతోషంగా ఇంటికి తీసుకెళ్తారు. దశాబ్దాల నుంచి ఆనవాయితీగా.. 1862-67 మధ్య కాలం నుంచి ఇందూరులో ఊర పండుగ ప్రారంభమైనట్లు పెద్దలు చెబుతారు. 83 ఏండ్ల క్రితం సిర్నాపల్లి సంస్థానాధీశురాలు శీలం జానకీబాయి నిధులు సమకూర్చి ఊర పండుగను ఘనంగా నిర్వహించడం ప్రారంభించారు. అప్పట్లో గత్తర (ప్లేగు) వ్యాధి సోకడంతో ఎంతోమంది చనిపోయారు గ్రామదేవతలను పూజిస్తే వ్యాధి నయమవుతుందని భావించి పండుగను నిర్వహించడం ప్రారంభించారు. 65 ఏండ్లకుపైగా కుల సంఘాల ఆధ్వర్యంలో యేటా పండుగ నిర్వహిస్తున్నారు. 2024 సంవత్సరం ఊర పండగ నిర్వహించేది వీరే ఊర పండగ నిర్వహించేది విరే సర్వ సమాజ్ కమిటీ ప్రధాన కార్యదర్శి బంటు రాజేశ్వర్, ఊర పండగ కన్వీనర్ రామ్మూర్తి గంగాధర్, కో కన్వీనర్ ఆదే ప్రవీణ్, మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ, కమిటీ కార్యదర్శి కిషన్ పట్వారి, అశోక్, భరత్ భూషణ్, భక్తవత్సలం శరత్ కుమార్, వినోద్ కుమార్ అంకిరెడ్డి సుదర్శన్ రెడ్డి,రాజు ఇతర కార్యవర్గ ఆధ్వర్యంలో ఈ పండగను ఘనంగా నిర్వహించనున్నారు.అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాం..బంటు రాజేశ్వర్. సర్వ సమాజ్ ప్రధాన కార్యదర్శి..నగరంలోని ప్రజలు నిబంధనలు పాటిస్తూ ఊర పండుగను జరుపుకో వాలి, పండగ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాం. పిల్లలు, పెద్దలు గొడ్డుగో అంతా సుఖ సంతోషా లతో ఉండాలని ఆ దేవుళ్లకు బండారు పోసి పండుగను ప్రారంభించాం. ఇంధురు లో పాడి పంటలు బాగా పండి ఎలాంటి రోగాలు రాకుండా ఉండాలని కోరు కుంటూ ఊర పండుగను ఘనంగా జరుపు తున్నాం. ప్రజలు సహకరించాలి.

## పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### - ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



కామారెడ్డి జిల్లా, జూలై 27(లోకంతీరు ) : కామారెడ్డి పేద ప్రజలకు అండగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. మాచారెడ్డి మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన నర్సయ్య కుమారుడు నవదీప్ అనారోగ్యంతో బాధపడుతూ అపరేషన్ చేయాలని వైద్యులు తెలిపారు. వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున కాంగ్రెస్ పార్టీ నాయకులను సంప్రదించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీకి విషయం తెలపడంతో వారు వెంటనే స్పందించి నిమ్స్ ఆసుపత్రి డాక్టర్ తో మాట్లాడి నవదీప్ కు ప్రభుత్వం తరపు నుండి చికిత్స నిమిత్తం 75000/- రూపాయల ఎల్.ఓ.సి ని శనివారం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి నవదీప్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్- ముత్యాల సునీల్ కుమార్.



బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి, జులై 27 ( లోకంతీరు ) : బాల్కొండ మండలం వన్నెల్ బీ గ్రామానికి చెందిన వడ్ల నారాయణ ఇటీవల అనారోగ్యం తో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు, అలాగే అదే గ్రామానికి చెందిన హోటల్ చౌటి నర్సయ్య ఇన్ఫెక్షన్ తో ఆపరేషన్ కావడంతో ఈరోజు ఆయనను పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లన్న గారి చిన్న దేవేందర్,మాజీ ఉపసర్పంచ్ కిషన్,పబ్బ రాజేష్, ఆర్మూర్ రాజు, గోజుర్ సంతోష్, పర్షపు రఘుపతి, చేపూర్ దేవేందర్, రాజ్ పాల్ కార్యకర్తలు పాల్గొన్నారు

## వర్షంలో సైతం డ్రైనేజి పనులు చేస్తున్న కార్మికులు



కామారెడ్డి జిల్లా, జూలై 27 ( లోకంతీరు ) : జిల్లాలోని రాజంపేట మండల కేంద్రంలో డ్రైనేజీలు శుభ్రం చేస్తున్నారు. రాజంపేట గ్రామంలో శనివారం డ్రైనేజీలను గ్రామ పంచాయతీ కార్మికులు యుద్ధ ప్రాతిపదికన వర్షాన్ని సైతం లెక్క చేయకుండా డ్రైనేజి పరిసరాల ప్రక్కన ఉన్న మొక్కలను గ్రామ పంచాయతీ కార్మికులు తొలగించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగుల పథకాలు, హక్కులు, ప్రయోజనాలను రక్షిస్తాం

హైదరాబాద్,జూలై 27: ఆన్లైన్ లో అందుబాటులోకి తెచ్చిన నయీ దిశా హెల్ప్ లైన్ నయీ దిశా రిసోర్స్ సెంటర్ తో ఒప్పందం చేసుకున్న తెలంగాణ ప్రభుత్వం నయీ దిశా హెల్ప్ లైన్ ద్వారా థెరపిస్టులు, ప్రత్యేక శిక్షణ ఇచ్చే ఉపాధ్యాయులు, పాఠశాలలు, ఆసుపత్రులు, వైద్యులు, ఇతర ఆటిజం పిల్లల తల్లిదండ్రులతో అనుసంధానం అయ్యే అవకాశంనయీ దిశాదివ్యంగులకి, వారి కుటుంబాలకు కూడా హక్కులు కల్పిస్తుందిఆ హక్కుల పట్ల వారికి అవగాహన కల్పించడం అవసరంఆటిజం చిన్నారుల టీచర్లకు కూడా ఆ హక్కుల పై అవగాహన వుండాలిఆటిజం సమస్య అధిగమించేందుకు నయీ దిశా హెల్ప్ లైన్ ఉపయోగపడుతుందిఆటిజం సమస్య కుటుంబ సమస్య కాదు, అది సమాజ, ప్రభుత్వ సమస్యఆటిజం సమస్యలకు పరిష్కారం చూపాలసిన బాధ్యత అందరిదీ ఆటిజం, ఎదుగుదల లోపం వుంటే ఎక్కడికి వెళ్ళలో తెలియదుఅటువంటి కుటుంబాలకు నయీ దిశా హెల్ప్ లైన్ ఎంతో ఉపయోగకర ఆటిజం తో సఫర్ అయ్యే పేదలు వుంటారు..వాళ్ళని సపోర్టు చేయాలి

## ప్రజలు సైబర్ నేరాలపై జాగ్రత్తగా వహించాలి

కామారెడ్డి జిల్లా, జూలై 27 ( లోకంతీరు) : సైబర్ క్రైమ్ నేరస్తులు వారి యొక్క నేర విధానాన్ని మార్చుకొని, మేము పోలీసులము, పోలీస్ స్టేషన్ నుంచి ఫోన్ చేస్తున్నాను. మీ కొడుకు లేదా మీ తమ్ముడు పలానా కేసులో అరెస్టు అయ్యి, ఇప్పుడు మా దగ్గరనే ఉన్నాడు. మీరు వెంటనే డబ్బులు తీసుకొని రావాలి. విడిపించుకు పోవాలని చెప్పి కాల్స్ చేస్తున్నారు. అలా మన కామారెడ్డిలో కూడా ఒకరిద్దరికీ ఫోన్లు కూడా రావడం జరిగింది. అయితే అలాంటి మోసపూరిత కాల్స్ నీ ఎట్టి పరిస్థితిలో నమ్మకూడదని, ఒకవేళ మీకు అలాంటి కాల్స్ ఏమైనా వచ్చిన ఎడల వెంటనే మీకు దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో, లేదా మీ సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని తెలియచేయాలని అన్నారు. ఒకవేళ వారు డబ్బులు డిమాండ్ చేసినట్లయితే ఎట్టి పరిస్థితుల్లో కూడా డబ్బులు ఇవ్వకూడదని తెలిపారు.అంతేగాక పోలీసు వారి యొక్క, ప్రముఖుల యొక్క ఫోటోలను వారి వాట్సాప్ ప్రొఫైల్స్ లో డీపీలుగా పెట్టుకొని మోసాలకు పాల్పడుతున్నారు. కాబట్టి అట్టివారి విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఎస్ హెచ్ ఓ చంద్ర శేఖర్ రెడ్డి తెలిపారు.మీకు ఎలాంటి సైబర్ క్రైమ్ కు సంబంధించిన విషయం తెలిసిన లేదా మీరు సైబర్ క్రైమ్ కు గురి అయిన వెంటనే డయల్ 100కి గాని లేదా 1930 నెంబర్ కి గాని ఫోన్ చేయగలరని పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.






# ఫ్యూచర్ లైన్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ



నిజామాబాదు, జులై 27 ( లోకంతీరు ) : నిజామాబాద్ నగరంలోని ఫ్యూచర్ లైన్ కిడ్స్ పాఠశాలలో బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ప్రియాంక, స్వప్న మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ మహిళ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే పండుగ కావున విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ సంస్కృతిక ఆచార వ్యవహారాలను ప్రతిబింబించేలా ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకోవాలని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు రాష్ట్రంలో బోనాల పండుగ ఆషాడ మాసంలో నిర్వహించడం ప్రత్యేక సంప్రదాయం. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లత, సుమలత, గౌతమి, జమున, సంధ్యారాణి,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# బాల్కొండ లో క్రీడల నిర్వహణ సన్నాహక సమావేశం



బాల్కొండ నియోజకవర్గ ప్రతినిధి, జులై 27 ( లోకంతీరు ) : ఉమ్మడి బాల్కొండ మండల స్థాయి అంతర్ పాఠశాలల క్రీడోత్సవాల వేదికగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండ కరారు చెయ్యడం జరిగింది ఈరోజు బాల్కొండ మండల విద్యావనరుల కేంద్రంలో నిర్వహించిన ఉమ్మడి బాల్కొండ మండల క్రీడల. నిర్వాహణ సన్నాహాక సమావేశంలో భాగంగా బాల్కొండ, మెండోరా మరియు ముప్కాల్ మండలాల అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయుల క్రీడా పోటీల నిర్వాక సమావేశం నిర్వహించడం జరిగింది, కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యా అధికారి బట్టు రాజేశ్వర్ పాలుగోన్నారు విద్య అధికారి మాట్లాడుతు క్రీడలు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి అత్యఅవసరమని చెప్పారు ఈ కార్యక్రమంలొ మండల పీడీ జైడి రాజేశ్వర్, ముప్కాల్ మండల పీడీ ప్రసాద్, ప్రధాన ఉపాధ్యాయలు ,పిడి లు, పి ఈ టీ లు తదితరులు పాల్గొన్నారు.

# కుకునూర్ పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు



బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి, జులై 27 ( లోకంతీరు ) : వేల్పూర్ మండలంలో కుకునూర్ ప్రాథమిక పాఠశాల శనివారం రోజున హెచ్ఎం వి హరి ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులతో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. బోనాలతో పాఠశాల నుండి వీధులలో ర్యాలీగా బయలుదేరి పోచమ్మ గుడికి చేరుకొని అమ్మవారి నైవేద్యం, సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా హెచ్ఎం హరి ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల తరఫున తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బోనాలను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు పండుగలపై అవగాహనతో పాటు ప్రజలందరూ పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో ఉంచుతూ అంటువ్యాధులు, ప్రకృతి విపత్తులు జరగకుండా అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి నరేందర్, నీరజ, తేజస్వి,రామకృష్ణ , విద్యార్థిని ,విద్యార్థులు, గ్రమ ప్రజలు పాల్గొన్నారు.

## హై కోర్టు న్యాయమూర్తులు సుజాయ్ పాల్, శ్రీనివాస్ రావు లను కలిసిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు

కామారెడ్డి జిల్లా, జులై 27 ( లోకంతీరు ) : హైకోర్టు న్యాయమూర్తులు సుజయ్ పాల్, శ్రీనివాస్ రావును కామారెడ్డి ఆర్ అండ్ బి అతిథి గృహంలో శనివారం మర్యాద పూర్వకంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి కోర్టుకు సంబంధించిన విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు చింతల గోపి, సీనియర్ న్యాయవాదులు జగన్నాథం, వెంకట రాంరెడ్డి లు పాల్గొన్నారు.



# సీ.పీ.ఆర్ నిర్వహణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్**















నిజామాబాద్, జూలై 27 ( లోకంతీరు ) : అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వారిని ప్రాణాపాయం బారి నుండి కాపాడేందుకు ఎంతగానో ఉపకరించే సీ.పీ.ఆర్ నిర్వహణ విధానంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ సూచించారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగులతో పాటు వివిధ వర్గాల వారికి సీ.పీ.ఆర్ శిక్షణ ఆవశ్యకతపై శనివారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో 'పునర్జన్మ' పేరుతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆకస్మికంగా గుండెపోటుకు లోనై ప్రాణాపాయ స్థితికి చేరిన వారికి సీ.పీ.ఆర్ ప్రక్రియను ఎలా అందించాలనే దానిపై రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు ప్రయోగాత్మకంగా చేసి చూపిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ తుకారాం మాట్లాడుతూ, సీపీఆర్ అనే చిన్న ప్రక్రియ ద్వారా ఎంతో విలువైన నిండు ప్రాణాలను కాపాడేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వారిని గమనించిన వెంటనే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా సీపీఆర్ ప్రక్రియను అమలు చేయాలని సూచించారు. ఆహారపు అలవాట్లు, మారిన జీవనశైలి వంటి అనేక కారణాల వల్ల ప్రస్తుతం అనేకమంది ఆకస్మికంగా గుండెపోటుకు గురవుతున్నారని, అత్యవసర చికిత్స అందక మృతి చెందుతున్నారని అన్నారు. ఇలాంటి సందర్భాలలో అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వారికి సరైన విధానంలో సీపీఆర్ చేస్తే, కనీసం 10 మందిలో ఐదుగురు బ్రతికేందుకు అవకాశం ఉంటుందన్నారు. సీ.పీ.ఆర్ టెక్నిక్స్ తెలుసుకున్న వారు, ఒక్కొక్కరు మరో పది మందికి నేర్పించాలని పిలుపునిచ్చారు. సమాజంలోని ప్రతి ఒక్కరు సీపీఆర్ గురించి అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీనివల్ల ఆపద సమయంలో తమ కుటుంబ సభ్యులతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడిన వారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యుఓ రసూల్ బీ, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నాగూరావ్ తదితరులు పాల్గొన్నారు

# గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ రైతుల రుణ మాఫీ మోసం

**– సదాశివనగర్ మాజీ జడ్పీటిసి రాజేశ్వర్ రావు, రామారెడ్డిమాజీ ఎంపిపి దశరథ్ రెడ్డి**



కామారెడ్డి జిల్లా, జూలై 27 ( లోకంతీరు ) : జిల్లాలోని సదాశివ నగర్ మాజీ జడ్పిటిసి, రామరెడ్డి మాజీ ఎంపిపి దశరథ్ రెడ్డి శనివారం పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటిసి రాజేశ్వర్ రావు, మాజీ ఎంపిపి దశరథ్ రెడ్డి, రైతుబంధు మండల మాజీ అధ్యక్షులు నారాయణరెడ్డి, గాంధారి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శివాజీ రావు, మాజీ జెడ్పిటిసి ఆఫ్షన్ మొహినోద్దీన్ మాట్లాడుతూ గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఇప్పటి వరకు 4.5 నుండి 5 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించాలని పత్రిక సమావేశంలో తెలిపారు. రైతుల రుణ మాఫీపై గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం రుణం తీసుకున్న బ్యాంకులో ఉన్న రైతుల రుణాలే కాకుండా ఇతర బ్యాంకులో ఉన్న రుణాలు కూడా ఫ్యాక్టరీ యాజమాన్యం చెల్లించాలన్నారు.అప్పు తీసుకున్న ప్రతి రైతు రుణాలు ఫ్యాక్టరీ యాజమాన్యమే చెల్లించాలని,రెండు, మూడు రోజుల్లో రైతులందరికీ రుణాలు కట్టకపోతే అందరి రైతులతో ఆందోళన ఉద్రుతం చేస్తామన్నారు.రైతుల పేరున తీసుకున్న మొత్తం 19 కోట్ల రూపాయలు ఫ్యాక్టరీ యాజమాన్యం బ్యాంకులో జమ చేయాలన్నారు.2003 నుండి ఇలాగే రైతుల పేరున రుణం తీసుకున్నామని ఫ్యాక్టరీ యాజమాన్యం చెబుతుంది. అప్పటి నుండి నాలుగు సార్లు రుణమాఫీ జరిగింది. అంటే రైతు రుణాలు పేరిట గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం 100 కోట్ల వరకు దోపిడీ చేసిందన్నారు.గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం రైతు రుణాల పేరిట భారీ మోసం చేసిందని వారు పేర్కొన్నారు.నిజామాబాద్ లో తీసుకున్న రుణాలు మాత్రమే కాకుండా అన్ని బ్యాంకుల్లో రైతులు తీసుకున్న రుణాలను గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం చెల్లించాలని, గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం రైతుల పేరున తీసుకున్న రుణం మాఫీ అయి, రైతులు స్వంతంగా సొసైటీల ద్వారా తీసుకున్న రుణం మాఫీ కాకపోతే వారి భారీగా మోసపోతారు.రైతులందరి రుణాలను గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం చెల్లించాలి లేకపోతే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఈ సంఘటనపై స్థానిక ఎమ్మెల్యే ఇప్పటి వరకు స్పందించలేదు.ఫ్యాక్టరీ యాజమాన్యంతో అధికారులు సైతం కుమ్మక్కై రైతులకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివ నగర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, రామారెడ్డి సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు రామ్ రెడ్డి, మద్దికుంట మాజీ ఎంపిటిసి రాజేందర్, ఉప సర్పంచ్ సాయి గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శ్రీనివాస్, జిల్లా బిఆర్ఎస్ నాయకులు లింబద్రి నాయక్, జంగం లింగం, కామారెడ్డి మండల నాయకులు రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మోషం పూర్ గ్రామ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ వాలంటీర్లకు దిశా నిర్దేశం చేసిన హైకోర్టు న్యాయమూర్తులు :జస్టిస సుజాయ్ పాల్ జస్టిస జి శ్రీనివాస రావు

**స్వచ్ఛందంగా,సామాజిక బాధ్యతతో తగాదాల పరిష్కారానికి కృషి**











కామారెడ్డి జిల్లా, జూలై 27 ( లోకంతీరు ) : పోలీస్ కార్యాలయంలో కమ్యూనిటీ వాలంటీర్లకు మధ్యవర్తిత్వ చట్టాల పై అవగాహన కల్పించడం జరిగినది.వివాహ వ్యవస్థ మరియు సామాజిక సమస్యల్లోని తగాదాలను పరిష్కరించవచని హై కోర్ట్ న్యాయ మూర్తి , తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ సుజోయ్ పాల్ పేర్కొన్నారు.శనివారం కామారెడ్డి జిల్లా డిస్ట్రిక్ట్ పోలీస్ ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కామారెడ్డి ఆధ్వర్యం లో కమ్యూనిటీ వాలంటీర్ల తో సమావేశానికి ముఖ్య అతిధి గా హాజరయి మాట్లాడారు. రాష్ట్రం లో ప్రయోగాత్మకంగా కామారెడ్డి జిల్లా లో కమ్యూనిటీ వాలంటీర్ లను ఏర్పాటుచేసి ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు అని తెలిపారు. గ్రామాలల్లో కొందరు ప్రజలు అవగాహనా లోపం తో ఆవేశాలకు గురై కోర్ట్ కేసుల వరకు వెళున్నారు.సామరస్యంగా మాట్లాడుకుని పరిష్కరించునే సమస్య సైతం పంతాలకు పోయి పోలీస్ కేసులు వరకు వెళుతున్నారు . ఏళ్ల క్రితం గ్రామాలలో పెద్ద మనుషులే ఇరు వర్గాలతో మాట్లాడి సమస్యను అక్కడిక్కడే పరిష్కరించేవారు . సమస్యలను పరిష్కరించి కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లు రాష్ట్రంలో ఆదర్శవంతంగా పని చేయాలనీ అన్నారు. కేరళ మరియు మధ్యప్రదేశ్ రాష్ట్రలో ఇలాంటి మీడియేషన్ సెంటర్ ద్వారా ఎన్నో కేసులు పరిష్కరించారన్నారు .అలాగే ఈ కార్యక్రమానికి గెస్ట్ అఫ్ హానర్ హై కోర్ట్ న్యాయమూర్తి , కామా రెడ్డి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, జస్టిస్ జే శ్రీనివాస్ రావు మాట్లాడుతూ తెలంగాణ లో ఒక సామాజిక కార్యకర్త పెద్దమనుషుల సమక్షం లో తగాదా పరిష్కరించడానికి కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లు పనిచేయాలన్నారు.చిన్నసమస్యలవల్ల ఇరువర్గాల వారు ఏళ్ళ తరబడి గొడవలు పెంచుకుంటున్నారు. కుటంబ సభ్యులు, స్నేహితులు, సహచరులు జీవితాంతం కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని డబ్బులను వృధా చేసుకుంటున్నారని తెలిపారు.కలెక్టర్ మాట్లాడుతూ రాజీమార్గం ద్వారా సమస్యలను పరిష్కరించడం వల్ల సమాజంలో మంచి వాతావరణం ఏర్పడుతుందని ఇందుకోసం వాలంటరీల కృషి చేయాలని కలెక్టర్ ఆశిష్ సంగ్ వాన్ సూచించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో మంచి పేరు, రాజకీయ ప్రమేయం లేని, ఇలాంటి క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్ లేని వారిని గుర్తించి కమ్యూనిటీ వాలంటరీగా ఎంపిక చేశామని సామాజిక బాధ్యతతో చిన్నచిన్న తగాదాలను పరిష్కరించాలని, ఎలాంటి ప్రభావములకు గురి కావద్దని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపీఎస్ సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబెర్ సెక్రటరీ పంచాక్షరీ, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి డాక్టర్.వరప్రసాద్,కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ సింధు శర్మ,అడిష నల్ జిల్లా న్యాయ మూర్తి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ , సీనియర్ సివిల్ జడ్జి, సెక్రటరీ టీ నాగరాణి , జూనియర్ సివిల్ జడ్జి కే. సుధాకర్ , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి దీక్ష ,జిల్లా న్యాయసేవాధికార సంస్థ సూపరింటెండెంట్ వి. చంద్రసేన్ రెడ్డి,సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# సినిమా తీరు

## సూపర్ స్టార్ ట్యాగ్ మారబోతుందా..?



పాన్ ఇండియా రేంజ్ లో తెలుగు సినిమాలను నిలబెట్టిన రాజమౌళి తన నెక్స్ట్ టార్గెట్ హాలీవుడ్ సినిమాలే అన్నట్టుగా పెట్టుకున్నాడు. ఆర్.ఆర్.ఆర్ తర్వాత మహేష్ తో చేస్తున్న సినిమా ఇంటర్నేషనల్ ఆడియన్స్ ని దృష్టిలో పెట్టుకుని చేస్తాడని అంటున్నారు. ప్రీ ప్రొడక్షన్ వర్క్ నుంచే సినిమా అప్పీల్ ఒక రేంజ్ లో ఉండబోతుందని టాక్. ఇక మహేష్ ని ఇప్పటివరకు చేసిన 28 సినిమాలు ఒక లెక్క అయితే చేయబోయే సినిమా మరో లెక్క అనేలా ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే మహేష్ మేకోవర్ సినిమాపై భారీ హైప్ తెస్తుండగా సినిమా బజెట్ 1000 కోట్లు అంటూ ప్యూజులు ఎగిరేలా చేస్తున్నారు.

రాజమౌళి మహేష్ సినిమా ఇంపాక్ట్ ఎలా ఉండబోతుంది అంటే జస్ట్ గోల్డ్ అనే టైటిల్ పరిశీలనలో ఉంది అనగానే సినిమా గురించి నేషనల్ వైడ్ గా హంగామా చేశారు. సౌత్ లోనే కాదు రాజమౌళి మహేష్ చేసే సినిమా గురించి నేషనల్ వైడ్ గా కూడా భరీ చర్చలు చేస్తున్నారు. ఐతే మహేష్ రాజమౌళి సినిమాలు గోల్డ్ అనే టైటిల్ కన్ఫర్మ్ అయితే మాత్రం ఈ కాంబోకి పర్ఫెక్ట్ టైటిల్ అని చెప్పొచ్చు. ఐతే ఈ సినిమా తర్వాత సూపర్ స్టార్ అనే ట్యాగ్ లైన్ మార్చి గోల్డ్ స్టార్ అని ఇంటర్నేషనల్ లెవెల్ లో మహేష్ క్రేజ్ తెచ్చుకునే ఛాన్స్ ఉందితర్వాత చరణ్ కి గ్లోబల్ స్టార్, ఎన్టీఆర్ కు మాన్ ఆఫ్ మాసెస్ అనే ట్యాగ్ ఇచ్చారు. రాజమౌళి సినిమా తర్వాత మహేష్ కి కూడా సూపర్ స్టార్ అన్నది మార్చి గోల్డ్ స్టార్ అని పెట్టేస్తారేమో చూడాలి. ఈ సినిమా గురించి స్పెషల్ అప్డేట్ మహేష్ బర్త్ డే రోజు వస్తుందని ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. రాజమౌళి సినిమా కోసం మహేష్ ఇప్పటివరకు ఏ సినిమాకు చేయని హోం వర్క్ చేస్తున్నారని తెలుస్తుంది. ఇప్పటివరకు మహేష్ రాజమౌళి డైరెక్షన్ లో సినిమా చేయలేదు. అంతేకాదు కేవలం తెలుగు సినిమాలతోనే నేషనల్ వైడ్ క్రేజ్ తెచ్చుకున్నాడు. ఫస్ట్ టైం జక్కన్నతో కలిసి పాన్ వరల్డ్ సినిమా చేస్తున్నాడు. మరి ఈ సినిమా ఎన్ని సంచలనాలకు కేంద్రంగా మారుతుందో చూడాలి. ముఖ్యంగా మహేష్ సినిమా కాస్ట్ అండ్ క్రూ గురించి క్రేజీ కాంబినేషన్స్ బయట వినిపిస్తున్నాయి. అవేంటి అన్నది తెలుసుకోవాలని ఫ్యాన్స్ ఎగ్జైటెడ్ గా ఉన్నారు.

## ప్రశాంత్ వర్మ.. ఫ్యూచర్ కోసం 30 కోట్లతో ఇలా..

హనుమాన్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకున్న ప్రశాంత్ వర్మ పాన్ ఇండియా రేంజ్ లో తన ఇమేజ్ ఎస్టాబ్లిష్ చేసుకున్నారు. దీంతో బాలీవుడ్ హీరో రణవీర్ సింగ్ సైతం ప్రశాంత్ వర్మతో వర్క్ చేయడానికి ఆసక్తి చూపించారు. వీరిద్దరి కలయికలో సినిమా స్టార్ట్ అయ్యింది. కానీ కథ విషయంలో క్రియేటివ్ డిఫరెన్స్ వలన మరల ఆగిపోయినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై అప్పుడే ఒక క్లారిటీ వచ్చేసింది. అయితే భవిష్యత్తులో కచ్చితంగా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో సినిమా చేస్తానని సదరు హీరో అన్నారు. కష్టాల్లో ఉన్న నిర్మాతల సంక్షేమం కోసమే ఖర్చు చేసాం: విశాల్ ఇక హనుమాన్ సీక్వెల్ గా జై హనుమాన్ చిత్రాన్ని సెట్స్ పైకి తీసుకొని వెళ్లాలని ప్రశాంత్ వర్మ ప్లాన్ చేశారు. భారీ బడ్జెట్ తో హై వోల్టేజ్ యాక్షన్ అండ్ విజువల్ ఎఫెక్ట్స్ తో జై హనుమాన్ సినిమాని ఆవిష్కరించడానికి రెడీ అవుతున్నారు. అయితే ఈ సినిమాలో టైటిల్ రోల్ కోసం ఇప్పుడు వేట నడుస్తోంది. అయితే భవిష్యత్తు కోసం ఈ యువ దర్శకుడు గట్టిగానే ప్లాన్ చేస్తున్నాడు. టాలెంటెడ్ దర్శకుడు ప్రశాంత్ వర్మ తన సొంత ప్రొడక్షన్ ఆఫీసును 30 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయబోతున్నారు. ఈ ఆఫీసులో నందమూరి మోక్షజ్ఞ తొలి చిత్రంతో పాటు ఇతర ప్రాజెక్టులకు సంబంధించిన కథా చర్చలు, పనులు జరగనున్నాయి. ఈ ప్రొడక్షన్ ఆఫీసులో వంద మంది వరకు వివిధ శాఖల టెక్నీషియన్స్ పనిచేయనున్నారు. 20 కోట్ల రూపాయలతో భవనాన్ని కొనుగోలు చేసిన ప్రశాంత్ వర్మ, ప్రస్తుతం ఇంటీరియర్ వర్క్ పూర్తి చేస్తుండగా, త్వరలోనే ఈ ప్రొడక్షన్ హౌస్ ఓపెనింగ్ చేయనున్నట్లు సమాచారం. ప్రస్తుతం 'హనుమాన్' చిత్రానికి సిక్వెల్ గా 'జై హనుమాన్' ప్రాజెక్టులో బిజీగా ఉన్న ప్రశాంత్ వర్మ, ఇండస్ట్రీలో కొత్తగా తెరపైనకి రానున్న నందమూరి మోక్షజ్ఞ మొదటి చిత్రానికి దర్శకత్వం వహించనున్నాడు. ఇక జై హనుమాన్ సినిమాలో టైటిల్ రోల్ కోసం మెగాస్టార్ చిరంజీవి లేదంటే రామ్ చరణ్ అనుకుంటున్నట్లు ఆ మధ్య టాక్ వచ్చింది.

## అందానికే మరో అందం....






## మెగా ఫ్యాన్స్ డౌట్లు క్లియర్ అయినట్టేనా..?



ఒక సినిమా సక్సెస్ మరో సినిమాకు జోష్ ఇస్తుంది అంటే కొన్నిసార్లు దాని వెనుక రీజన్స్ ఏంటన్నది చెప్పడం కష్టం కానీ మరికొన్నిసార్లు మాత్రం ఆ విషయంపై క్లారిటీ వస్తుంది. రీసెంట్ గా రాయన్ సినిమాతో ధనుష్ ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ధనుష్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాకు ఏ.ఆర్.రెహమాన్ మ్యూజిక్ అందించారు. సినిమా చూసిన ఆడియన్స్ అంతా రెహమాన్ మ్యూజిక్ ముఖ్యంగా బిజిఎం గురించి మాట్లాడుకుంటున్నారు. ఒకప్పుడు తన సాంగ్స్ అండ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో అదరగొట్టిన రెహమాన్ ఈమధ్య తన స్థాయికి తగిన మ్యూజిక్ కంపోజ్ చేయట్లేదన్న కామెంట్ తెలిసిందే. ఐతే రాయన్ సినిమా చూశాక మాత్రం రెహమాన్ రేసులో ఇంకా ఉన్నాడన్న విషయాన్ని చెప్పకనే చెప్పాడు. రాయన్ సినిమాకు ఎలాంటి బిజిఎం కావాలో సినిమా మూడ్ కు తగినట్టుగా ఇచ్చాడు. సినిమాలో కథ ఇంకాస్త కొత్తగా ఉంటే ఈ టేకింగ్, మ్యూజిక్ కు నెక్స్ట్ లెవెల్ లో రిజల్ట్ ఉండేది.ఐతే రెహమాన్ రాయన్ సినిమాకు ఇచ్చిన మ్యూజిక్ చూసిన మెగా ఫ్యాన్స్ ఫుల్ ఖుషిగా ఉన్నారు. ఎందుకంటే ఆయన చేస్తున్న నెక్స్ట్ సినిమా చరణ్ తోనే కాబట్టి ఫ్యాన్స్ లో ఎక్కడో ఒక చిన్న అనుమానం ఉంది. కానీ రాయన్ చూశాక అవన్ని తొలగిపోయాయి. ఐతే రెహమాన్ డైరెక్ట్ మ్యూజిక్ చేసిన తెలుగు సినిమాకు పెద్దగా సక్సెస్ అవ్వలేదు. తమిళ్, తెలుగు కలిసి చేసిన బైలింగ్వల్ సినిమాలు సూపర్ హిట్ అయ్యాయి. ఇక మరోపక్క ఉప్పెన డైరెక్ట్ బుచ్చిబాబుకి కూడా మంచి మ్యూజిక్ టేస్ట్ ఉంది. ఉప్పెన కోసం దేవి నుంచి అద్భుతమైన సాంగ్స్ రాబట్టుకున్నాడు. ఇప్పుడు రెహమాన్ తో కూడా అదే రేంజ్ లో అవుట్ పుట్ తీసుకొచ్చే ఛాన్స్ ఉందని అంటున్నారు. చరణ్ 16వ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాను గ్లోబల్ రేంజ్ అప్పీల్ ఉండేలా చేస్తున్నారని తెలుస్తుంది. మరి ఆఫ్టర్ లాంగ్ గ్యాప్ తెలుగు సినిమాకు డైరెక్ట్ మ్యూజిక్ అందిస్తున్న రెహమాన్ ఎలాంటి సాంగ్స్, బిజిఎం అందిస్తాడన్నది చూడాలి. రాయన్ మ్యూజిక్ విన్నాక రెహమాన్ మీద నమ్మకం పెరిగింది. ఆర్సీ 16 మ్యూజిక్ పరంగా ఎలాంటి డౌట్లు పెట్టుకోనవసరం లేదని రెహమాన్ ప్రూవ్ చేసుకున్నాడు.

## పారిస్ ఒలింపిక్స్ ఆరంభ సంబరాల్లో.. ముఖేశ్ ? నీతా అంబానీ దంపతులు




పారిస్ ఒలింపిక్స్ ప్రారంభోత్సవ సంబరాల్లో అపరకుబేరుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ నీతా అంబానీ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈఫిల్ టవర్ ముందు ఇద్దరూ ఫొటోకు ఫోజులిచ్చారు. ఇందుకు సంబంధించిన ఫొటో ప్రస్తుతం వైరల్ అవుతోంది.కాగా, నీతా అంబానీ.. అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) సభ్యురాలు అన్న విషయం తెలిసిందే. బుధవారం జరిగిన 142వ ఐవోసీ సెషన్‌లో నీతా అంబానీ 100 శాతం ఓటింగ్‌తో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికపై ఆమె స్పందిస్తూ 'ఐవోసీ సభ్యురాలిగా తిరిగి ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా ఐవోసీఏ అధ్యక్షుడు థామస్ బాచ్‌తో పాటు సహచర సభ్యులకు కృతజ్ఞతలు. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. ఈ ఎన్నిక నా వ్యక్తిగతం కాదు.. ప్రపంచ క్రీడా యవనికపై భారత్ క్రీడాభివృద్ధికి నిదర్శనం. ఈ సందర్భాన్ని ప్రతీ భారతీయునితో పంచుకోవాలనుకుంటున్నాను' అని పేర్కొన్నారు. భారత ఒలింపిక్ సమాఖ్య (ఐవోఏ)తో కలిసి రిలయన్స్ ఫౌండేషన్.. ఒలింపిక్స్ కోసం ప్రత్యేకంగా ఇండియా హౌజ్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.పారిస్ ఒలింపిక్స్ ఆరంభ వేడుకలు అంబరాన్నంటాయి. గతానికి భిన్నంగా, చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో సీన్ నది ఒడ్డును తమ దేశ ఘనమైన వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెబుతూ ఫ్రాన్స్ ప్రారంభ వేడుకలను అదిరిపోయే రీతిలో రూపకల్పన చేసింది. భారత కాలమానం ప్రకారం రాత్రి 11 గంటలకు మొదలైన ఆరంభ వేడుకలు ఫ్రాన్స్ రాజధాని పారిస్ నగరం వేదికగా మొదలయ్యాయి. ఫుట్‌బాలర్ జిదానే ఒలింపిక్ టార్చ్ పట్టుకుని పరిగెత్తగా..అతన్ని అనుసరిస్తూ కొంత మంది చిన్నారులు పడవలో ప్రయాణించడంతో ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెరతీసినట్లు అయ్యింది. ఫ్రాన్స్ ప్రధాని ఎమాన్యుయెల్ మక్రాన్, అంతర్జాతీయ ఒలింపిక్ సమాఖ్య(ఐవోసీ) అధ్యక్షుడు థామస్ బాచ్ అతిథులతో పాటు అభిమానులను చేతులు ఊపుతూ మార్చ్‌పాస్ట్‌కు స్వాగతం పలికారు. వివిధ దేశాలకు చెందిన అధ్యక్షులు, ప్రధానులు, పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా హాజరయ్యారు.

## బొబ్బలు చాలా సాధారణ సమస్య :ఇంట్లో బొబ్బలు వదిలించుకోవడానికి ఉత్తమమైన 6 మార్గాలు!

బొబ్బలు చాలా సాధారణ సమస్య. కొత్త బూట్లు ధరించడం వల్ల చాలా మందికి బొబ్బలు రావడం గమనించవచ్చు. అదనంగా, అధిక వేడి, అధిక తేమ లేదా నొక్కిన బూట్లు కొన్నిసార్లు బొబ్బలు ఏర్పడవచ్చు. పొక్కులకు నిర్దిష్ట సీజన్ లేనప్పటికీ. అయితే వేసవి, వర్షాకాలంలో చర్మంపై పొక్కులు ఎక్కువగా కనిపిస్తాయి. పొక్కు అనేది ఒక రకమైన గాయం. పొక్కు బాధాకరమైనది అయినప్పటికీ, దాని చికిత్స ఇంట్లో చాలా సులభంగా చేయవచ్చు. అయితే, మీరు బొబ్బలకు దూరంగా ఉండాలి. కాబట్టి ఇంట్లోనే పొక్కులను ఎలా పోగొట్టుకోవాలో చూద్దాం.) కలబంద 1) కలబంద బొబ్బల నివారణకు కలబంద గ్రేట్ గా సహాయపడుతుంది. కలబందలో హీలింగ్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి, ఇది గాయానికి చల్లదనాన్ని అందించడంతో పాటు, వాపు మరియు వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. అలోవెరా జెల్‌ని పొక్కులపై రాసి ఆరబెట్టాలి. కలబంద జెల్ పొడిగా మారిన తర్వాత, గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. అలోవెరా జెల్‌ని చాలా సార్లు అప్లై చేయడం వల్ల గాయం అయిన ప్రదేశంలో మంట లేదా దురద వస్తుంది. చింతించాల్సిన పని లేదు, ఇది వైద్యం ప్రక్రియ కారణంగా ఉంది. మంచి ఫలితాలను పొందడానికి, ఈ ప్రక్రియను రోజుకు రెండుసార్లు చేయండి. వంట చేసేటప్పుడు ఆహారం మాడిపోయిందా? మాడిన ఆహారాన్ని రుచికరంగా చేయడానికి సులభమైన మార్గంవంట చేసేటప్పుడు ఆహారం మాడిపోయిందా? మాడిన ఆహారాన్ని రుచికరంగా చేయడానికి సులభమైన మార్గం 2) గ్రీన్ టీ 2) గ్రీన్ టీ గ్రీన్ టీలో, యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు హీలింగ్ లక్షణాలు ఉన్నాయి. ఇది విటమిన్లు మరియు యాంటీఆక్సిడెంట్ల మూలం, ఇది ఫోస్కార్ వాపు మరియు నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందుకోసం ముందుగా టీ బ్యాగ్‌ను వేడి నీటిలో ముంచి బేకింగ్ సోడా వేయాలి. అప్పుడు బ్యాగ్ చల్లబరుస్తుంది. తర్వాత ఆ టీ బ్యాగ్ తీసుకుని ఫోస్కర్ స్థానంలో కాసేపు ఉంచండి. బేకింగ్ సోడాలో క్రిమినాశక లక్షణాలు ఉన్నాయి, ఇది ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. ఈ ప్రక్రియను రోజుకు రెండు మూడు సార్లు చేయండి. ఛాతీ మరియు గొంతులో దుర్వాసనతో కూడిన కఫం(గల్ల) వదిలించుకోవాలా? ఇక్కడ కొన్ని మార్గాలు ఉన్నాయి!ఛాతీ మరియు గొంతులో దుర్వాసనతో కూడిన కఫం(గల్ల) వదిలించుకోవాలా? ఇక్కడ కొన్ని మార్గాలు ఉన్నాయి! 3) యాపిల్ సైడర్ వెనిగర్ 3) యాపిల్ సైడర్ వెనిగర్ పొక్కులకు ఇది మరొక సులభమైన ఇంటి నివారణ. యాపిల్ సైడర్ వెనిగర్ వాపు మరియు నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులోని యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు మంటను తగ్గించడంలో మరియు ఇన్‌ఫెక్షన్ వ్యాప్తిని పరిమితం చేయడంలో సహాయపడతాయి. దీన్ని చేయడానికి, ముందుగా ఆపిల్ సైడర్ వెనిగర్‌లో కాటన్ బాల్‌ను నానబెట్టి, ప్రభావిత ప్రాంతంలో తేలికగా రాయండి. ఈ ప్రక్రియ కొంచెం బాధాకరంగా ఉన్నప్పటికీ, త్వరగా నయమవుతుంది. మీరు ఈ ప్రక్రియను చేయాలనుకుంటే, మీరు ఆపిల్ సైడర్ వెనిగర్‌తో ఉల్లిపాయ పేస్ట్‌ను మిక్స్ చేసి ఫోస్కార్‌పై అప్లై చేయవచ్చు. తర్వాత ఆరిపోయాక నీళ్లతో బాగా కడగాలి. ఈ విధానాన్ని రోజుకు రెండుసార్లు చేయవచ్చు. : థైరాయిడ్ సమస్యకు కొన్ని సింపుల్ హోం థైరాయిడ్ సమస్యకు కొన్ని సింపుల్ హోం రెమెడీస్! 4) కొబ్బరి నూనె 4) కొబ్బరి నూనె కొబ్బరి నూనెలో లారిక్ యాసిడ్ ఉంటుంది. ఇది ఒక రకమైన కొవ్వు ఆమ్లం, ఇది చర్మాన్ని తేమగా ఉంచడానికి మరియు మంటను తగ్గించడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా, కణజాలాన్ని రిపేర్ చేయడంతో పాటు, కొబ్బరి నూనె కూడా గాయాలను వేగంగా నయం చేయడానికి సహాయపడుతుంది. ఇది చేయుటకు, కొబ్బరి నూనెలో దూదిని నానబెట్టి, గాయంపై సున్నితంగా రాయండి. 5) పెట్రోలియం జెల్లీని ఉపయోగించండి 5) పెట్రోలియం జెల్లీని ఉపయోగించండి పెట్రోలియం జెల్లీ పగిలిన పెదాలను నయం చేయడంలో మాత్రమే కాదు, పొక్కులను నయం చేయడంలో కూడా చాలా ప్రభావవంతంగా ఉంటుంది. పొక్కులను త్వరగా నయం చేయడానికి, ప్రతి రాత్రి బొబ్బలకు పెట్రోలియం జెల్లీని రాసి, తర్వాత పడుకోండి. ఇది పొడి మరియు నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే, మీ పాదాలను రోజుకు రెండుసార్లు 15 నిమిషాలు గోరువెచ్చని నీటిలో నానబెట్టి, టవల్‌తో బాగా ఆరబెట్టండి. తర్వాత పెట్రోలియం జెల్లీని గాయంపై రాయాలి. గోరువెచ్చని నీరు నొప్పి మరియు ఇన్ఫెక్షన్‌లను ఉపశమనం చేస్తుంది మరియు తేమను నిలుపుకోవడంలో జెల్లీ చాలా సహాయపడుతుంది.



## ఒలింపిక్స్ ఓపెనింగ్ సెర్మనీలో పొరపాటు.. దక్షిణ కొరియాను ఉత్తర కొరియాగా పరిచయం



పారిస్: పారిస్ ఒలింపిక్స్ ఓపెనింగ్ సంబరాల్లో పొరపాటు జరిగింది. ఆయా దేశాల అథ్లెట్లను పరిచయం చేస్తున్న సమయంలో అపశృతి చోటుచేసుకున్నది. సీన్ నదిలో దక్షిణ కొరియా అథ్లెట్లు వస్తున్న సమయంలో.. ఆ దేశ అథ్లెట్లను ఉత్తర కొరియా అథ్లెట్లుగా పరిచయం చేశారు. దీనిపై దక్షిణ కొరియా అభ్యంతరం వ్యక్తం చేసింది. మళ్లీ ఇలాంటి తప్పును చేయరాదు అని నిర్వాహకుల నుంచి దక్షిన కొరియా హామీ డిమాండ్ చేసింది.బోట్‌లో దక్షిణ కొరియా అథ్లెట్లు వస్తున్నప్పుడు.. ఆ అథ్లెట్లను అనౌన్సర్ పరిచయం చేస్తూ.. డెమోక్రటిక్ పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ కొరియా అని పరిచయం చేశారు. అయితే నార్త్ కొరియాకు అధికారిక పేరు అదే. ఫ్రెంచ్, ఇంగ్లీష్ భాషల్లో ఆ పేరును ప్రకటించారు.ఇక నార్త్ కొరియా అథ్లెట్లు కూడా సీన్ నదిలో వస్తున్న సమయంలో.. ఆ పేరుతోనే అథ్లెట్లను ఇంట్రడ్యూస్ చేశారు అనౌన్సర్. పారిస్‌లో ఉన్న దక్షిణ కొరియా క్రీడా మంత్రి జాంగ్ మిరాన్ ఈ ఘటన పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అంశంపై ఐఓసీ అధ్యక్షుడు థామస్ బాచ్ ను కలవనున్నట్లు ఆయన తెలిపారు. తప్పు మరోసారి జరగకుండా చర్యలు చేపట్టాలని నిర్వాహకులను దక్షిణ కొరియా కోరింది.దక్షిణ కొరియా బృందంలో 143 మంది అథ్లెట్లు ఉన్నారు. వారంతా 21 ఈవెంట్లలో పోటీపడనున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY BYAGAL SRINIVAS, PRINTED AT S.S. PRINTERS & FILE MAKERS, PUS ALAGALLY, JAWAHAR ROAD, Town & Dist.NIZAMABAD- 503001, TELANGANA STATE, PUBLISHED AT H.NO: 6-11-174/1, NAMDEVWADA, Town & Dist. NIZAMABAD, TELANGANA STATE - 503001.EDITOR: BYAGAL SRINIVAS.